# బెంజ్ పై మోజుపడ్డ చంద్రబాబు..



చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్ సమక్షంలో టీడీపీలో చేరిన గుమ్మనూరు జయరాం

2లో

నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
బుధవారం 06 మార్చి 2024
పేజీలు 8

## నాలుగు రోడ్లు వేస్తేనే
# అభివృద్ధి కాదు..



కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి

- సాగు, త్రాగు నీరిస్తే ప్రజలు సంతోషిస్తారు
- డోన్ సమగ్రాభివృద్ధికి ప్రణాళిక ఉంది
- కె.యి కుటుంబంతో బంధం బలపడింది
- కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి

**కర్నూలు,సూర్య ప్రతినిధి :** రాష్ట్ర మంత్రివర్గంలో కీలకమైన ఆర్థిక శాఖా మంత్రిగా ఉండి నాలుగు రోడ్లు వేసి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని, ప్రజలు సంతోషించాలంటే వారికి అవసరమైన సాగు, తాగు నీరు అందించగలిగితేనే అభివృద్ధి చేసినట్లని కేంద్ర మాజీ మంత్రి, డోన్ శాసనసభా నియోజకవర్గతెలుగుదేశం అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డి అన్నారు.ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ తమకు డోన్ నియోజకవర్గం కొత్తేమీ కాదని తనతాత, తండ్రి కాలం నుంచి ఆ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలతోనూ సన్నిహిత సంబంధాలు

మిగతా 2లో





**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళ వారం స్వామివారికి రావణవాహన సేవ నిర్వహించారు. ఉభయ దేవాల య ప్రాంగణంలోని అలంకార మండపంలో సుగంధ పుష్పాలతో విశేషంగా అలంక రించిన రావణ వాహనంపై భ్రమరాంబా మల్లికార్జు న స్వామి వార్ల ఉత్సవ మూర్తులను అధిష్టింపజేసి ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు, పండితులు వేద మంత్రోచ్చారణలతోప్రత్యేక పూజలు నిర్వహించారు. రావణవాహనాధీశులైన స్వామి అమ్మ వార్లకు ఆలయ ఉత్సవం నిర్వహించి,పరివార దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం గ్రామోత్సవానికి తరలించారు.గంగాధర మండపం వద్ద ప్రత్యేక హారతుల

మిగతా 2లో



రావణ వాహనంపై కొలువుతీరిన స్వామి అమ్మవార్లు

## ఇల కైలాసం..
# భక్తి పారవశ్యం

- రావణ వాహనంపై విహరించిన స్వామి అమ్మవార్లు
- పులకించిన భక్తజనం
- రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ వాయిదా
- నేడు శివపార్వతులకు పుష్ప పల్లకి సేవ
- ఇల కైలాసంలో మహాశివరాత్రి

బ్రహ్మోత్సవాలు నయనానందకరంగా సాగుతున్నాయి.మంగళవారం నీలకంఠు డు భ్రమరాంబా సమేతుడై దశకంకుడి భుజ స్కందాలపై ఊరేగాడు.పురవీధుల్లో గ్రామోత్సవం చేపట్టగా స్వామి, అమ్మవార్లను దర్శించుకొని భక్తులు తన్మయత్వం పొందారు.ఈ సందర్భంగా కళాకారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ వేషధారణలు,గొరవయ్యల ప్రదర్శనలు,మహిళల కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



### ఫలించిన రెస్క్యూ ఆపరేషన్
# పెద్దపులి సేఫ్

- పులి నుంచి ఉచ్చును తొలగించిన అటవీ శాఖ అధికారులు
- రేంజర్ పట్టాభి ఆధ్వర్యంలో రెస్క్యూ ఆపరేషన్

6లో



ఉచ్చులో చిక్కుకొని బయటపడ్డ పెద్దపులి

### ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు
# వినియోగించుకోవాలి

- గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలి
- వెంకటాపురం కాలనీలో ఓటర్లకు అవగాహన కల్పించిన కలెక్టర్, ఎస్పీ



ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ డా.జి.సృజన

2లో

# ఆధ్యాత్మికంగా బ్రహ్మోత్సవాలు



- ఉత్సవాలను తిలకించేందుకు శ్రీగిరికి తరలివస్తున్న భక్తులు
- మల్లన్న దర్శనానికి 4గంటల సమయం

6లో



కైలాస ద్వారం వద్ద భక్తులు

సూర్య



# బెంజ్ పై మోజుపడ్డ చంద్రబాబు..

**టిడిపి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం..**
**సజ్జల,ధనుంజయరెడ్డిల పై విరుచుకుపడ్డ జయరాం..**
**జగన్ ఒక బొమ్మ ..జగన్ నోటికి తాళం వేశారన్న జయరాం..**
**జయరాం అవినీతిని పసుపునీళ్లతో కడిగిన బాబు..**

**కర్నూలు,మేజర్ న్యూస్:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి కర్నూలు పార్లమెంటు వైసిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం మంగళవారం అమరావతిలో తెదేపా అధినేత నారాచంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్‌ల సమక్షంలో పసుపు కండువా వేసుకొని తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు ఎంపి టికెట్ తనకు వద్దని ఆలూరు ఎంఎల్ఏ టికెట్ కావాలని పలుమార్లు జగన్‌ను అడిగినా పట్టించోలేదని జిల్లాలో కేవలం ఎస్సీ,బిసి,మైనార్టీల సీట్లు మాత్రం మార్చారని మిగతా రెడ్ల సీట్లు మార్చలేదని అన్నారు.సిఎం జగన్ ఒక శిల లాగ దేవాలయంలో బొమ్మలా తయారు అయ్యారని గత రెండేళ్లుగా ఆయన మాట్లాడడం లేదని పూజారులుగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి, దనుంజయరెడ్డి అనేవారు అతని వెనుక ఉండి మాట్లాడిస్తున్నారని అన్నారు. బిసిరైతు కుటుంబం నుండి వచ్చిన తనకు మంత్రిగా ఉన్న నిధులు ఇవ్వలేకపోయారని పక్క జిల్లాలో బుగ్గనకు కోట్ల నిధులు ఇచ్చారని అందుకే ఆలూరుకు ఏమి చేయలేకపోయానని కార్మిక శాఖలో ఏమి నిధులు లేవని కేవలం బొమ్మగా తనను మంత్రి చేశారని అన్నారు.జిల్లాలో అగ్రవర్ణాలుగా ఉన్న రెడ్లకే ప్రాధాన్యత వైసిపిలో ఉందని వారుతెలిపారు.అయితే గతంలో అసెంబ్లీలో సిఎం జగన్‌ను సాయి, అల్లా,జీసస్‌తో పోల్చిన జయరాం నిజంగా రాతిశిలను చేశాడు. మంత్రిగా తనకు ఎవరికి ఇవ్వని విధంగా ఐదు ఏళ్లు అవకాశం ఇచ్చినా ఎంపి టికెట్ ఇచ్చినా తనకు న్యాయం చేయలేదంటున్నారు. మరోవైపు గత ఏడాది క్రితం యువగళం పాదయాత్ర సమయంలో నారా లోకేష్‌ను పప్పుగా,పందిగా ఘాటుగా విమర్శలు చేసినా అవేమి టిడిపి పార్టీ నాయకులు పరిగణలోకి తీసుకోలేదు.రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్న నాయుడుని దున్నపోతుకు షర్టు,ప్యాంటు వేస్తే ఎలా ఉంటుందో అలా అచ్చెన్న ఉన్నాడని ఘాటు వాఖ్యలు చేశారు.రాజకీయాల్లో శాస్వత శత్రువులు,మిత్రులు ఉండరనే సామెత మంత్రి జయరాం విషయంలో జిల్లా ప్రజలకు తెలిసిపోయింది.తాను టిడిపి కండువా ధరించి ఇంటినుండి తప్పిపోయిన చిన్నారిగా జయరాం చెప్పుకున్నాడు.తిరిగి సొంతగూటికి వచ్చానని తనను ఆశీర్వదించాలని కోరారు.

**బెంజ్‌పై మోజుపడ్డ చంద్రబాబు..:** తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఇటీవల పత్తికొండలో జరిగిన రా కదలిరా కార్యక్రమంలో కూడా బెంజ్ మంత్రి జయరాంకు తానే అపేరు పెట్టానని పేకాట,మట్కా,సారా,ఇసుక తదితర పనులు చేపట్టి అవినీతి మంత్రి అయ్యాడని దుయ్యబట్టారు. కాని అవిఏమి పార్టీలు మారితే పరిగణలోకి తీసుకోమని మంత్రి జయరాంకు అంటిన అవినీతిని పసుపు నీళ్లతో కడిగి పార్టీలోకి బాబు ఆహ్వానించారు.ఏది ఏమైనా గతంలో తన ప్రాణం ఉన్నంత వరకు జగన్ వెంటే అన్న జయరాం 10 ఏళ్లు కాకుండానే అందలం ఎక్కించిన పార్టీకి చావుదెబ్బ కొట్టాడు.మరి ముఖ్యమంత్రి జగన్ మంత్రి జయరాం మాటలను ఎలా తీసుకుంటాడో కాలమే నిర్ణయిస్తుంది.

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :**

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఓటర్ లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం కాలనీలో ఓటర్లకు అవగాహన, జూనియర్ కళాశాలలో పోలింగ్ మెటీరియల్ డిస్పాచ్ కేంద్రాన్ని కలెక్టర్ డా.జి.సృజన, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సమస్యాత్మకంగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడే ఉన్న ఓటర్లతో మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు..సార్వత్రిక ఎన్నికలు సజావుగా,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోన్దన్నారు. ఎన్నికలు మన భవిష్యత్తును నిర్ణయించడంతో పాటు మన రాబోయే తరాలకు మార్గాన్ని నిర్దేశించడానికి కూడా ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాంటి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఎన్నికల సమయంలో ఒక్కరితో ఒకరు గొడవలు పడి ఎన్నికలు సజావుగా నిర్వహించకపోవడానికి ఎవ్వరూ కారణం కాకూడదన్నారు. ఆ విధంగా చేయడం వల్ల సమాజానికి ఇబ్బంది పెట్టిన వారవుతారన్నారు. ఎవ్వరి ఓటు హక్కు భంగం కలగకుండా వ్యవస్థ పరంగా మావైపు నుండి, సమాజ పరంగా మీ పాత్ర కూడా ఉండాలన్నారు.. అలా కాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద బలగాలు ఏర్పాటు చేసే పరిస్థితి కల్పించవద్దని కలెక్టర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఓటర్లు వారికి నచ్చిన వారికి ఓటు వేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని దానిని ఓటర్లు గుర్తించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ రిటర్నింగ్ ఆఫీసర్ శివ్ నారాయణ్ శర్మ, ఎమ్మిగనూరు డియస్పి సీతారామయ్య, తహసీల్దార్ శేష రెడ్డి, సీఐ మధుసూదన్ రావు, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ గురురాజా రావు తదితరులు పాల్గొన్నారు.

(మొదటిపేజి తరువాయి..)

నిచ్చి అక్కడి నుంచి నంది మండపం బయలు వీరభద్ర స్వామి దేవాలయం వరకు ఊరేగించారు. కోలాటం, చెక్కభజన, రాజభటుల వేషాలు,జాంబే పబ్లిక్, జానపద,పగటి వేషాలు, గొరవయ్యలు, బుట్టబొమ్మల నృత్యాలు,బీరప్పడోలు,తప్పెట,డ్రమ్స్,భజంత్రీలు భంజారా నృత్యాలు, శంఖానాదాల భక్తుల నడుమ గ్రామోత్సవం వేడుకగా సాగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి,ఈవో పెద్దిరాజు, డిప్యూటీ ఈవో రవణమ్మ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, ఏఈఓలు మోహన్,హరిదాస్, పణీధర ప్రసాద్,శ్రీశైలం ప్రభ సంపాదకులు డాక్టర్ సి.అనిల్ కుమార్,పీఆర్వో టి.శ్రీనివాసరావు, ఏపీఆర్ఓ శివారెడ్డి, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు,అర్చక స్వాములు,పండితులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



స్వామి అమ్మవార్లకు గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# ఇల కైలాసం..భక్తి పారవశ్యం

**ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కార్యక్రమాలు :** శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీశైలం క్షేత్రంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలను భక్తలు ఆకట్టుకుంటున్నాయి.వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు వారి కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు.నిత్య కళారాధన వేదిక,ఆలయ పుష్కరిణి,శివదీక్ష శిబిరాల వద్ద నిర్వహిస్తున్న పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి.

**సౌకర్యాలు మెరిసి..భక్తులు మురిసి :** శ్రీశైల మహా క్షేత్రంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం సహకారంతో దేవస్థానం అధికారులు ముందస్తు ప్రణాళికతో ఉత్సవాలు విజయవంతంగా సాగుతున్నాయి.దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి, ఈవో పెద్దిరాజు భక్తుల సౌకర్యాల పై ప్రత్యేక దృష్టి సారించారు.ఈవో పెద్దిరాజు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ అధికారులకు తగు సూచనలు చేస్తున్నారు.సామాన్య భక్తులే లక్ష్యంగా చేపట్టిన ఏర్పాట్లల్లో ఎలాంటి లోటు లేకుండా దేవస్థానం అన్ని సౌకర్యాలను కల్పిస్తుంది.స్వామి అమ్మవార్ల ఉత్సవాల నిర్వహణ,పూజా కార్యక్రమాలు,ఉభయ దేవాలయాల సుందరీకరణ,భక్తుల కోసం త్రాగునీరు,చలువ పందిర్ల ఏర్పాటు,వైద్య సదుపాయాలు, మరుగుదొడ్లు,సూచిక బోర్డులు, విద్యుతీకరణ,పుష్పాలంకరణ పార్కింగ్ ప్రదేశాలు,ట్రాఫిక్ నియంత్రణ,జల్లు స్నానాలు ఏర్పాటు పాతాళ గంగ వద్ద గజ ఈత నిపుణుల నియామకం, పారిశుధ్య నిర్వహణ,లడ్డు ప్రసాదాల తయారీ,ఉచిత అన్న ప్రసాద వితరణ,క్యూలైన్లో వేచి ఉండే భక్తులకు నిరంతరం నీరు, అల్పాహారం సరఫరా ప్రత్యేకంగా శివ స్వాములకు క్యూలైన్ తదితర ప్రధాన సౌకర్యాలపై అధికార యంత్రాంగం పూర్తి దృష్టి సారించారు.సిబ్బం దికి ప్రత్యేక విధులు కేటాయించి ఆయా ఏర్పాట్లను చేపట్టారు. **ఉచిత బస్ సర్వీసులు :** భక్తుల సౌకర్యార్థం శ్రీశైల క్షేత్ర పరిధిలో దేవస్థానంఉచిత బస్ సర్వీసులను నడుపుతుంది. కైలాసద్వారం,హాటకేశ్వరం, ఫాలధార-పంచధార, సాక్షిగణపతి దేవాలయం,దేవస్థానం టోల్ గేట్,టూరిస్ట్ బస్ స్టాండ్,గణేశసదనం,యజ్ఞవాటిక వాహనాల పార్కింగ్,దేవస్థానం గోసంరక్షణశాల, మల్ల మ్మకన్నీరు, ప్రైవేటు సత్రాలు, దేవస్థానం అతిథిగృహాలు, రుద్రా పార్కు, గంగాభవాని స్నానఘట్టాలు,ఆలయ పుష్కరిణి,మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకల్యాణకట్ట, దేవస్థానం డార్మిటరీ, పాతాళగంగ రోడ్డు,ఆర్.టి.సి. బస్ స్టాండ్,ప్రైవేటు సత్రాలు ఏరియాలో ఈ బస్సులను ఏర్పాటు చేసింది.



**శ్రీశైలంలో నేడు.. :** బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం శ్రీస్వామి అమ్మవార్లకు పుష్పపల్లకి సేవ.. గ్రామోత్సవాన్ని నిర్వహిస్తారు.

**రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ వాయిదా :** శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైల మల్లన్నకు మంగళవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించవలసి ఉండగా కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా పడినట్లు అధికారులు వెల్లడించారు.ఏటా బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ.ఈనెల 6న లేదా 7 వ తేదీలలో ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలను ప్రభుత్వం తరపున స్వామి అమ్మవార్లకు సమర్పించనున్నట్లు తెలిసింది.



(మొదటిపేజి తరువాయి..)

గుర్తు చేశారు. ఏ గ్రామంలో ఏ సమస్య ఉందో తనకు తెలుసునన్నారు. డోన్ అభివృద్ధి కోసం రూ.2వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పుకోవడంపై ఆయన స్పందిస్తూ ఆ నిధుల్లో అత్యధికం తన అనునూయులకు చెల్లించాల్సిన కాంట్రాక్టు బిల్లులు చెల్లించడానికి వినియోగించినవేనని ఆయన తెలిపారు. ఆర్థిక మంత్రి హోదాలో నాలుగు సిమెంటు రహదారులు, నాలుగు భవనాలు నిర్మించి దాన్నే అభివృద్ధిగా చూపుతున్నారని విమర్శించారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా కేవలం పులివెందుల, డోన్ నియోజకవర్గాలలో పని చేసిన కాంట్రాక్టర్లకు మాత్రమే బిల్లులు చెల్లించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం వల్ల ఆ మాత్రం పని జరిగిందన్నారు. డోన్ ఎమ్మెల్యేగా కోట్ల సుజాతమ్మ పని చేసిన కాలంలో తాను కర్నూలు ఎంపిగా ఉన్నానని అపుడు డోన్ తన లోక్‌సభ స్థానం పరిధిలో ఉండేదని ఆయన గుర్తు చేశారు. అప్పట్లో డోన్ నియోజకవర్గ ప్రజల తాగునీటి సమస్య పరిష్కారం కోసం గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకువచ్చామని, అనేక రహదారుల నిర్మాణం, డోన్ పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వే ఓవర్ బ్రిడ్జి వంటి వాటిని నిర్మించామని ఆయన పేర్కొన్నారు. ఆ తరువాత కూడా డోన్ నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు తాను కేంద్ర రైల్వే శాఖా సహాయ మంత్రిగా ఉన్నపుడు అనేక ఆర్ఒబి, ఆర్‌యుబిలు

# నాలుగు రోడ్లు వేస్తేనే అభివృద్ధి కాదు..!

మంజూరు చేసి వాటి నిర్మాణాన్ని పూర్తి చేశామని ఆయన తెలిపారు. డోన్ నియోజకవర్గం నుంచి 2004లో తన సతీమణి కోట్ల సుజాతమ్మ గెలుపొందిందని ఆ తరువాత 2009లో ఓటమిపాలయ్యిందన్నారు. అయినా తమకు నియోజకవర్గంతో బంధం తెగిపోలేదని పేర్కొన్నారు. ఇక తాను తెలుగుదేశంలో చేరేనాటికే మాజీ ఉప ముఖ్యమంత్రి కెయి కృష్ణమూర్తి, మాజీ మంత్రి కెయి ప్రభాకర్‌లు తెలుగుదేశం పార్టీలో ఉన్నారని తెలిపారు. తాము పార్టీలో చేరిన తరువాత గ్రామ స్థాయిలో రెండు వర్గాలు కలిసిపోవడంలో కొన్ని ఇబ్బందులు పడ్డారని ఆ తరువాత క్రమేణా పరిస్థితులకు అణుగుణంగా కెయి వర్గంతో బంధం బలపడిందని ఆయన అన్నారు. దీని వల్ల రాబోయే ఎన్నికల్లో డోన్ నుంచి విజయం సాధించడం ఖాయమన్నారు. దేశంలో వ్యవసాయ రంగం అభివృద్ధి సాధించకపోతే రైతులకు మనుగడ లేదని దాని వల్ల దేశ ప్రజలకు ఆహారం లభించక అనేక ఇక్కట్లకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని ఆ తరువాత రాజకీయాలని తెలిపారు. దీని కారణంగా వ్యవసాయ రంగాభివృద్ధికి నిత్యం కృషి చేస్తామని పేర్కొన్నారు. తాను 2019 ఎన్నికలకు ముందు కరుడుగట్టిన కాంగ్రెస్ వాదినని ప్రజలు తెలుసునన్నారు. అయితే కొన్ని అనివార్య పరిస్థితుల వల్ల తాను తెలుగు దేశం పార్టీలో చేరాల్సి వచ్చిందని తెలిపారు. అపుడు కూడా కర్నూలు జిల్లా ప్రజలకు ఎంతో అత్యవసరమైన తుంగభద్ర దిగువ కాలువ, గుండ్రేవుల, వేదవతి ఎత్తిపోతల, ఆర్డీఎస్ కుడి కాలువ పనులు చేపడతామని హామీ ఇస్తేనే పార్టీలో చేరుతామని నాటి ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు షరతు విధించామని కోట్ల అన్నారు. ఆయా ప్రాజెక్టులు ప్రజలకు ఎంత అవసరమో వివరించి వాటిని మంజూరు చేసి ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత తీసుకోవాలని కోరినట్లు వెల్లడించారు. అందుకు ఆయన నెల రోజుల గడువును కోరారని ఆ తరువాత ప్రాజెక్టులను చేపడతామని హామీ ఇస్తేనే పార్టీలో చేరినల్లు వివరించారు. అయితే ఆ ఎన్నికల్లో ఓడిపోవడంతో ప్రాజెక్టులు మూలనపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి ప్రాముఖ్యత తెలిసి నేటి పాలకులు పట్టించుకోకపోవడం రైతులను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. రైతుల కంట కన్నీరు చూసిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులే కాకుండా ప్రజలు కూడా ప్రభుత్వ విధానాన్ని ప్రశ్నించలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రధాన కారణం తమ ఓటును అమ్ముకోవడం, డబ్బుకు విలువనిచ్చి ఓటును విస్మరించడమేనన్నారు. ఎపుడైతే డబ్బుకు ఆశపడి ఓటు హక్కును దుర్వినియోగం చేసుకుంటారో అపుడే ప్రశ్నించే హక్కును కోల్పోతారని తెలిపారు. నేటి రాజకీయాల్లో నైతిక విలువలు, నీతినిజాయితీ లేకుండా పోయాయన్నారు. నీతిమయ రాజకీయాలు లేకపోతే ప్రజలు అభివృద్ధికి దూరమవుతారని ఆయన హెచ్చరించారు. ప్రధానంగా రైతులు బాగుపడకపోతే దేశం ఆహార కొరతతో తల్లడిల్లాల్సిన పరిస్థితులు ఎదురవుతాయని హెచ్చరించారు. ఇప్పటికైనా ఓటును డబ్బుకోసం లేదంటే సారాయి, బిర్యాణీ కోసం అమ్ముకుంటే భవిష్యత్తును నాశనం చేసుకోవడమేనని కోట్ల సూర్య పేర్కొన్నారు. నీతిమయ రాజకీయాలు ఎవరు చేస్తున్నారు, ఎవరు ప్రజా సమస్యల పట్ల త్వరితగతిన స్పందిస్తున్నారు, పరిష్కారం కోసం పని చేస్తున్నారో గుర్తించి ఓటు వేయాలని ఆయన సూచించారు. వారసత్వంగా తన కుమారుడు కోట్ల రాఘవేంద్రా రెడ్డి భవిష్యత్తులో రాజకీయ రంగంలో త్వరలోనే వస్తారని ఆయన పేర్కొన్నారు. తమకు వ్యవసాయం, రాజకీయరంగం తప్ప మరో వ్యాపకం లేదని అదే మార్గంలో తన కుమారుడు కూడా నడుస్తాడని వెల్లడించారు.

# గెలిచినా, ఓడినా ప్రజల్లోనే ఉన్నాం: టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** తాము ఎన్నికల్లో గెలిచినా, ఓడినా ప్రజాసేవ మాత్రం మరువలేదని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని మౌర్య ఇన్‌లో తెలుగుయువత స్టేట్ జనరల్ సెక్రటరీ లక్కీటూ గోపి ఆధ్వర్యంలో 50వవార్డుకు చెందన ముస్లిం యువకులు, మహిలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టీజీ భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేసిన యువకులు మాట్లాడుతూ తాము టీజీ భరత్ వెంట నడిచేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కర్నూలు అభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. టీజీ భరత్ మాట్లాడుతూ 40ఏళ్లుగా కర్నూలు ప్రజలకు సేవ చేస్తున్న చరిత్ర తమదన్నారు. నగరంలో ఏ వార్డుకు వెళ్లినా టీజీ మార్క్ ఉంటుందని తెలిపారు. ఇప్పుడు కేవలం కులం చూసి వైసీపీ నేతలు అభ్యర్థిని బరిలోకి



టీడీపీలో చేరిన ముస్లిం యువకులు

దింపుతున్నారన్నారు. పదేళ్లపాటు కర్నూలులో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని సొంతంగా 6గ్యారంటీల మేనిఫెస్టోను తయారు చేశానన్నారు. తన గెలుపు కోసం ముస్లిం యువకులందరూ అల్లాను ప్రార్థించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, రఫి, మజార్, మస్తాన్, శ్రీకాంత్, రఫిక్ పాల్గొన్నారు.

### వీధి కుక్కల నుండి ప్రజలకు రక్షణ కల్పించాలంటూ

# మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా



**ఆదోని, మేజర్‌న్యూస్ :** కుక్కలు బాబోయ్ కుక్కలు ఆదోని పట్టణంలో వీధి కుక్కల నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలు, తిప్పన్న, ముక్కన్నలు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద కుక్కల నుండి రక్షణ కల్పించాలంటూ వారు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఆదోని పట్టణంలో కుక్కల లాలాజలం, తుమ్ముల ద్వారా చిన్నారి మృతి చెందడం చాలా దురదృష్టకరమన్నారు. పట్టణంలో వీధి కుక్కల దాడిలో చిన్నారులకు, ప్రజలకు గాయాలైన సంఘటనలు కొకొల్లలు. రాత్రి సమయంలో వాహనదారులు బయటకు రావాలంటేనే జంకుతున్నారన్నారు. కుక్కల నియంత్రణ పట్ల మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయకులు నాగరాజు, కృష్ణమూర్తి, వెంకటేష్, శ్రీనివాసులు, ఏక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో బండలాగుడు పోటీలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 9వతేదీన నాలుగు పళ్ల, ఆరు పళ్ల వృషభాలకు రాతిదూలం పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వహకులు మంగళవారం తెలిపారు. ఆరుపళ్ల విభాగంలో గెలుపొందిన వృషభాలకు మొదటి బహుమతిగా రూ.60వేలు, రెండవ బహుమతిగా రూ.40వేలు, 3వబహుమతిగా రూ.30వేలు, 4వ బహుమతిగా రూ.20వేలు, 5వ బహుమతిగా రూ.10వేలు అదజేస్తున్నట్లు తెలిపారు. నాలుగు పళ్ల విభాగంలో గెలుపొందిన వృషభాలకు మొదటి, రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు బహుమతిగా రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు, రూ.7,500లు, రూ.5వేలు, రూ.3వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు 9949653807 నెంబరును సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## శివరాత్రి ఉత్సవాలకు బోడుబండతో ఏర్పాట్లు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మీటేతాండ సమీపంలోని బోడబండ అటవీ ప్రాంతంలో ఉండే పక్కీరప్పస్వామి, ఎల్లప్పస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్త అప్పవేణు గెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. 8న జాగరణ, 9న రథోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. మదనంతపురం గ్రామానికి చెందిన హైదరాబాద్ శ్రీరాములు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంచినీటి సమస్య, పారిశుధ్యం లోపించకుండా, విద్యుత్ సమస్య ఏర్పడకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన ఆలయ కమిటీ సభ్యులు

## బ్రహ్మగుండ క్షేత్ర ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** ప్రసిద్ధ శైవక్షేత్రాలలో ఒక్కటైన శ్రీకామేశ్వరిసహిత బ్రహ్మగుండం క్షేత్రంలోని శ్రీరాముల ఆలయం నందు మంగళవారం క్షేత్ర ధర్మకర్తల నూతన మండలి సభ్యులు ఈఓ రామాంజినేయులు ఆధ్వర్యంలో మండల వైకాపా అధ్యక్షులు బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, జడ్పిటిసి సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులుగా బొమ్మన పెద్దిరెడ్డి, సత్యనారాయణ, వెంకటరమణయ్య, సుజాత, పుల్లయ్య, శివయ్య, మధు, ఎక్స్అఫిషియో సభ్యుడిగా అర్చకులు శివలను ఆలయ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరెడ్డి నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా సభ్యులందరూ ఆలయ చైర్మన్‌గా బొమ్మన పెద్దిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమం అనంతరం మహాశివరాత్రి ఉత్సవాలకు సంబందించిన గోడపత్రికలు, కరపత్రాలను సభ్యులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ఈఓ హనుమంతరావ్, వైకాపా మండల కార్యదర్శి వెంకటనాయుడు, ఆగస్టీన్, వెంకటేశ్వర్లు, శివారెడ్డి, రఘురెడ్డి, ఆరీఫ్, ఎల్లయ్య, రమేష్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

**దేవనకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అది కేవలం వైకాపా అధినేత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జీ విరుపాక్షి అన్నారు.మంగళవారం మండల ఫరిదిలోని వెలమకూరు, సింగాపురం, పల్లెదొడ్డి గ్రామాలలో ఆయన విష్తృత పర్యటన చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కేవలం మాయ మాటలు చెబుతూ గ్రామాల అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోలేదని విమర్శిం చారు. మన అధినేత జగన్మోహన్ రెడ్డి మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను ఐదేళ్ల పాలనలో నూటికి నూరు శాతం అమలు చేయడం దేశ చరిత్రలోనే లేదన్నారు. కాబట్టి రానున్న ఎన్నికలలో బూటకపు మాటలు చెప్పే వారిని నమ్మకుండా ప్రజలకు మేలు చేస్తున్న జగనన్నను మరో సారి ముఖ్యమంత్రిగా చేస్తే అటు రాష్ట్రంలో పాటు ఇటు గ్రామాలు సైతం అభివృద్ధి బాటలో నిలుస్తాయన్నారు. జగనన్న అదేశాల మేరకు ఆలూరు అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని ఒక్కసారి అవకాశం కల్పిస్తే జగన్మోహన్ రెడ్డి ఆశయాలతో ఆలూరును అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తపాలా శ్రీనివాసులు నాయుడు,పాలకుర్తి హర్షవర్ధన్ రెడ్డి,నిజాల్‌రెడ్డి. నారాయణ రెడ్డి,ఉమాకాంత్ రెడ్డి,ప్రతాప్, లుముంబా, రాజారెడ్డి, వెలమకూరు రామచంద్ర ,ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్రవాహనాలు ఢీకొని యువకుడికి తీవ్రగాయాలు



గాయపడిన సిద్దు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన పట్టణ సమీపంలోని రామళ్ళకోట రోడ్డులో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఒక యువకుడికి తీవ్రరక్త గాయాలైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే రత్నపల్లి గ్రామానికి చెందిన సిద్దు అనే యువకుడు స్వగ్రామానికి వెళ్తుండగా ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీ కొనడంతో సిద్దు ముక్కు నుండి రక్తస్రావంతో అక్కడక్కడ స్వల్ప రక్తగాయాలైయ్యాయి. దీంతో స్థానికులు యువకుడిని వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న దృశ్యం

## ఓబులాపురం తాండాలో కార్డెన్‌సెర్చ్

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండల పరిధిలోని ఓబులాపురంతాండ శివారులలో ట్రైనింగ్ డీఎస్పీ భావన కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సెర్చ్‌లో 1000లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. 40లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నాటుసారా తయారు చేయడం, అమ్మడం చట్టరీత్యా నేరమన్నారు. అటువంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

### జిల్లా, మండల ప్రజా పరిషత్‌కు

## 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల



**కర్నూల్‌ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్లకు పంచాయతీరాజ్ శాఖ 2023-2024వ సంవత్సరం సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులను ఆయా శాఖల అకౌంట్లో జమ చేసినట్లు జడ్పీ సీఈఓ జి నాసర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ప్రజా పరిషత్ కి సంబంధించి బేసిక్ గ్రాంట్ కింద రూ.51238547, టైడ్ గ్రాండ్ కింద రూ.76878969 మొత్తం 128117516 జమ చేసినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని 53 మండల ప్రజా పరిషత్లకు బేసిక్ గ్రాండ్ కింద రూ.51287973, టైడ్ గ్రాంట్ కింద రూ. 76957768 మొత్తంగా 256363257 రూపాయల నిధులు జమ చేసినట్లు తెలిపారు. ఈ నిధులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఖర్చు చేయవలసిందిగా ఆయా మండల పరిషత్ అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి



టీడీపీ మేనిఫెస్టో పత్రాలను అందజేస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలో డోర్ టు డోర్ ప్రచారంలో భాగంగా మంగళవారం నూనెపల్లెలోని నివర్తినగర్‌లో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ పర్యటించారు. ఈసందర్భంగా 29వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి మంజుల సుబ్బరాయుడు, మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ ఆధ్వర్యంలో ఫిరోజ్ మాట్లాడుతూ ఇంటింటికి చంద్రబాబు అధికారంలోకి వస్తే అమలు చేస్తామన్న సూపర్‌సిక్స్ ప్రజలు ఈ వైసీపీ ప్రభుత్వం వేస్తున్న పన్నుల గురించి చెబుతూ ఆవేదనకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడంతో చదువుకున్న యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని వారికి ఉపాధి కల్పించడంలో వైసీపీ విఫలమైందన్నారు.

### పంట నష్టపరిహారం రైతు ఖాతాల్లో

## రూ.7.04కోట్లు జమ

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** పంట నష్టపరిహారం రైతు ఖాతాల్లో బుధవారం రూ.7.04కోట్లు జమ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి సుధాకర్ తెలిపారు. పైన తెలిపిన వివరాల కోసం 2023సంవత్సరం మండలంలోని రైతులకు ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులకు నష్టం జరిగిందన్నారు. ఓర్వకల్లు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిందన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఖరీఫ్ చేసిన పంటకలు 8,185మంది రైతులకు 6,102హెక్టార్లకు రూ.7.91కోట్ల వరకు నష్టపరిహారం కోసం మండల వ్యవసాయధికారి ప్రతిపాదనలు పంపారన్నారు. 2,161మంది పత్తి రైతులకు రూ.3.17కోట్లు, 2,815మంది కంది రైతులకు రూ.1.98రైతులకు, 1,816మంది మొక్కజొన్న రైతులకు రూ.1.89కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు.

సూర్య

బుధవారం | 06 మార్చి 2024

# శ్రీశైల భక్తులకు అన్నదానం చేస్తున్న పలువురు దాతలు

## - వైద్య శిబిరాల ద్వారా భక్తులకు ఉచితంగా మందులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** హర హర మహాదేవా శంభో శంకరా అంటూ వేలాది భక్తులు శ్రీశైలం వైపు అడుగులు వేస్తుంటే, మానవ సేవయే మాధవ సేవగా భావించి పలు వురు దాతలు భక్తులకు ఉచితంగా అన్నదానం చేస్తున్నారు. బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన సంజీవ ఆంజనేయ స్వామి బృందం రాజశేఖర్ రెడ్డి మిత్ర బృందం కృష్ణాపురం గ్రామం వద్ద, వెంకటాపురం గ్రామానికి చెందిన లక్ష్మిరెడ్డి, నాగేశ్వర రెడ్డిల మిత్రబృందాలు అన్నదానం నిర్వహిస్తు శ్రీశైల భక్తులకు విశేష సేవలు అందిస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి మిత్ర బృందం గత 10 సంవత్సరాలుగా, వెంకటాపురం గ్రామస్తులు ఎన్నో ఏళ్లుగా శ్రీశైలం భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. నవభారత్ ఫర్టిలైజర్, ఎల్ఎల్పి కంపెని ఆధ్వర్యంలో మజ్జిగ, తాగునీటిని పంపిణీ చేస్తున్నారు. ఆత్మకూరు మొదలు శ్రీపతిరావుపే ఎట అంచె, అమలాపురం, కృష్ణాపురం , వెంకటాపురం గ్రామ వరకు భక్తులు కాలినడకన, వాహనాల ద్వారా వెంకటాపురం గ్రామానికి చేరుకుంటారు. ఇక్కడి నుంచి భక్తులు కాలి నడకన శ్రీశైలానికి అటవీ మార్గం ద్వారా వెళ్తారు. నాగలూటి సమీపంలోని ఆంజనేయస్వామి గుడి, నాగలూటి వీరభద్రాలయం, పెచ్చెర్వు వరకు దాతలు భక్తులకు తాగునీరు, మజ్జిగ, అల్పాహారం, అన్నదానం రాతిర 12 గంటల వరకు అందిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఆధ్వర్యంలో డాక్టర్ పవన్ కుమార్ శివ భక్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తు వైద్య సేవ లందిస్తున్నారు.



పాదయాత్రికులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం



ఉచిత వైద్యశిబిరాల ద్వారా భక్తులకు వైద్య సేవలందిస్తున్న దృశ్యం

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న

# బుగ్గ రామేశ్వరాలయం



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** శివరాత్రి బ్రహ్మోత్సవాలకు బుగ్గ రామేశ్వరాలయం ముస్తాబవుతోంది. మండల పరిధిలోని కాల్వబుగ్గలో వెలసిన శ్రీభ్రమరాంబిక బుగ్గ రామేశ్వరస్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాలు 7వతేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. దర్శనానికి వచ్చే భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్లు, తీర్థప్రసాదారాలు, తాగునీరు, స్నానం చేయడానికి కోనేటిలో నీరు, మరుగుదొడ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎద్దుల రాతిదూలం పోటీలు, కబడ్డీ పోటీలు ఏర్పాటు చేస్తున్నామని ఆలయ అధికారి డీఆర్‌కెవి.ప్రసాద్ తెలిపారు.

# వైభవంగా శ్రీ పక్కిరప్ప తాతార్యుల ఆరాధన



**కోడుమూరు, మేజర్‌న్యూస్:** కోడుమూరులో హంద్రీ నది ఒడ్డున వెలసిన శ్రీ వల్లేలాంబ దేవి సన్నిధిలో శ్రీ పక్కిరప్పతాతర్యుల మొదటి ఆరాధన ఉత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఆరాధన ఉత్సవాలు రంగన్న తాత భక్త బృందం, జడ్పిటిసి సభ్యులు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఉదయం మహాగణపతి పూజ, సంప్రోక్షణ, గంగా పూజ,ప్రతిమ దర్శనం, తీర్థ ప్రసాద వితరణ వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, వైసిపి ఇన్చార్జ్ ఆదిమూలపు సతీష్, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ ఎద్దుల మహేష్ రెడ్డి, వైసిపి నాయకులు కుందము ప్రతాప్ రెడ్డి, వర్కురు ఈశ్వర్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రమేష్ నాయుడు, సొసైటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సుబ్బారావు కర్నూలు జిల్లా నలుమూలల నుంచి భక్తులు, శిష్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# రానున్న ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో పోటీ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కర్నూలు నంద్యాల జిల్లాలో నియోజకవర్గాల నుంచి జై హిందుస్థాన్ పార్టీ అభ్యర్థులను పోటీలో నిలపనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యకుడు వంగల గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కర్నూలులో ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు జిల్లాల్లో కార్యకర్తలను కలిసి చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యకులు యరమల నరేష్‌కుమార్‌రెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చిన్నారికి మెడల్ ప్రదానం



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల పట్టణానికి చెందిన ఎల్ ఐ సి అభివృద్ధి అధికారి నరసింహ కుమార్, సీతామహాలక్ష్మి దంపతుల కుమార్తె సీతామహాలక్ష్మి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ లో మోడల్ ను దక్కించుకుంది. సుమేధ స్కూల్ లో ఒకటవ తరగతి విద్యను అభ్యసిస్తున్న చిన్నారి సీతామహాలక్ష్మీ మంగళవారం భగవద్గీతలోని 40 శ్లోకాలు 5 నిమిషాల 58 సెకండ్లలో ఏకధాటిగా చెప్పి ఈ రికార్డు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డు నిర్వాహకులు మెడల్ ప్రధానం చేశారు. విద్యార్థి సీతామహాలక్ష్మీని ఉపాధ్యాయ బృందం, పలువురు ప్రముఖులు విద్యార్థినిని అభినందించారు.

# ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమం

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ :** ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను నిర్వహించిన సంగతి పాఠకులకు, ప్రజలకు విధీతమే. ఈ సందర్భంగా ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కింద వెల్దుర్తి గ్రామ పంచాయితీ పరిధిలోని వెల్దుర్తి గ్రామ సచివాలయం 1,2మరియు3 సచివాలయాలలో ఆరోగ్య సురక్ష ఫేజ్-2ను నేడు పట్టణంలోని ఎంపిపి స్కూల్ హరిజనవాడ, 14వ వార్డు నందు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు పంచాయితీ ఈఓ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమానికి వెల్దుర్తి గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, పంచాయితీ సిబ్బంది హజరు కావాలని ఈఓ కోరారు.

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు : టిడిపి



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి తనయుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం బుగ్గనిపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్ లు,తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు ఏడాదికి పెట్టుబడి నిది క్రింద రూ.20 వేలు,బిసి రక్షణ చట్టం,మొదలగు పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉన్నాం ఎల్లా నాగయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు పోలూరు వెంకటేశ్వర రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి,బిమేశ్వర రెడ్డి, ఉమ్మడి జిల్లాల సర్పంచ్ ల సంఘము అధ్యక్షుడు శ్రీనువాసులు యాదవ్, ముస్లిం మైనారిటీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జాకీరుల్లా బేగ్,పోలూరు రాఘవ రెడ్డి రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కమిటీ కార్యదర్శి మేకల నాగరాజు,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, రూబెన్, బుక్కపురం సర్పంచ్ నాగరాజు,జనసేన నాయకులు చల్లా మద్దిలేటిస్వామి, నాగరాజు కౌన్సిలర్ కానాల అంజి, మంచినీళ్ల సుమంత్ , తదితరులు పాల్గొన్నారు.

# గోనెగండ్ల హిందువుల రుద్రభూమిని పరిరక్షించండి

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు జిల్లా అనేక హిందువుల భూములపై కొన్ని ముస్లిం సంస్థలు ఆక్రమించుకుంటూ మసీదుల నిర్మాణం చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ అన్నారు. మంగళవారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. గోనెగండ్ల గ్రామంలో 233/బీ, 225, 227 వివిధ సర్వే నెంబర్లలోని భూములను ఆక్రమించుకొని మసీదులను నిర్మించడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. హిందువుల భూములకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. హిందువుల వ్యతిరేకిగా వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ ఉద్యమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాఘవేంద్ర, అధికార ప్రతినిధి పీటీ సాయిప్రదీప్, మురళి, ఉపేంద్ర, నవీన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కునిగిరి నీలకంఠ

# ఆర్‌యూ వీసీ కృషి అభినందనీయం



మాట్లాడుతున్న సుధీర్‌ప్రేమ్‌కుమార్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రాయలసీమ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ సుధీర్‌ప్రేమ్ కుమార్ గ్రామీణ పేద విద్యార్థుల కు కోసం కృషి చేయడం అభినందనీయమని ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప అన్నారు. మంగళవారం నగరంలోని టీఎస్ఎఫ్ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. వీసీగా బాధ్యతలు చేపట్టిన నెలలోపే డిగ్రీలో ఫెయిల్ అయిన 15వేలమంది పేద విద్యార్థులకు డిగ్రీ పూర్తి చేసేందుకు సువర్ణావకాశం కల్పించడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరాజు, లా స్టూడెంట్ యూనియన్ నాయకులు నరసప్ప, రాకేష్, మహేష్ పాల్గొన్నారు.

# టిడిపిలో ఉన్నది ఒకటే వర్గం అది చంద్రబాబు వర్గమే

## తెదేపా సీనియర్ నాయకులు ఎదురూరు విష్ణు



**కోడుమూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీలో వర్గాలకు తావులేదని తామంతా ఒకటే వర్గమని అది నారాచంద్రబాబు నాయుడు వర్గమేనని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం కర్నూల్ లోని తన నివాసంలో వైసీపీ నాయకులు టిడిపిలో చేరిన సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అందరం చంద్రబాబు గొడుగు కిందనే పనిచేసి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించడమే తమ లక్ష్యమని అన్నారు. వైయస్ జగన్ మీద ప్రజలు ఎంతో నమ్మకంతో అధికారాన్ని కట్టబెడితే ప్రజలను రాష్ట్రాన్ని వైయస్ జగన్ అధోగతి పాలు చేశారని ఆయన విమర్శించారు. ఇంతవరకు రాష్ట్రానికి రాజధాని ఏదో చెప్పలేకపోయాడని ఇదే పిచ్చితుగ్లక్ పాలన అని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి జగన్ గద్దెనెక్కుతూనే ప్రజాధనంతో కట్టిన ప్రజా వేదికను కూల్చి తన మార్కు విధ్వంస పాలనను ప్రారంభించారన్నారు. అలాగే 700 కోట్ల రూపాయలతో కట్టిన సచివాలయాన్ని 350 కోట్లకు తాకట్టు పెట్టడం అంటే ఇంతకంటే దౌర్భాగ్యం ఏమీ ఉండదని ఆయన విమర్శించారు. ప్రజలు తమ సొంత డబ్బులతో కొన్న ఆస్తుల పత్రాలపై , పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ బొమ్మను వేయించడం ఎంతవరకు సమంజసమని విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు, ఉచిత బియ్యం పథకానికి, గృహ నిర్మాణాలకు కేంద్రం డబ్బులు ఇస్తుందని అయితే వీటికి మేమే నిధులు ఇస్తున్నామని చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని విష్ణు పేర్కొన్నారు. 1985 నుంచి నియోజకవర్గంలో ఆరాచక శక్తులు ఆటలు కట్టించి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గడ్డుకాలం ఎదుర్కొన్న కూడా నియోజకవర్గ వ్యాప్తంగా 35 మంది ఎంపీటీసీలు సర్పంచ్ లను గెలిపించుకున్న ఘనత తనదేనని తెలిపారు. పార్టీ అధిష్టానం సర్వేలు చేసి బొగ్గుల దస్తగిరికి టికెట్ కేటాయించిందని కాబట్టి దస్తగిరి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరిని అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబు నాయుడుకు బహుమతిగా ఇస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి అభ్యర్థి బగ్గుల దస్తగిరి, టిడిపి యువ నాయకుడు పులకుర్తి త్రివేది, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పథకాలతో ముమ్మర ప్రచారం చెయ్యండి

★ బుట్టా గెలుపుకు బూతు సిద్ధం.. మేము సిద్ధమే

**నందవరం, ఎమ్మిగనూరు మేజర్‌న్యూస్ ప్రతినిధి::** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైకాపా అభ్యర్థి గెలుపుకు మా బూతు సిద్ధం.. మేము సిద్దంగా ఉన్నామని నాగలదిన్నె, మిట్టసోమపురం బూతుకమిటి కన్వినర్లు, సచివాలయ కన్వినర్లు, గృహసారథులకు మండల జేసి కన్వినర్ బుట్టా నాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయా గ్రామాల్లో ఎన్నికల బూతు లెవల్ సమావేశాలు ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా మన ముఖ్యమంత్రి తన ఐదేళ్ల పాలనతో ప్రజలకు అందించిన సంక్షేమం గురించి వివరించాలని , కరోనా కష్టాల్లో కూడా ప్రజలకు చేసిన మేలు తెలుపుతూ ప్రతి బూతులో ముమ్మర ప్రచారం చేపట్టాలంటూ సూచించారు. రానున్న రోజుల్లో అదే సంక్షేమం మనకు చేరాలంటే 2024 ఎన్నికల్లో మరోమారు జగనన్న ముఖ్యమంత్రిగాను, ఇక్కడ బుట్టా రేణుకమ్మ ఎమ్మెల్యేగాను గెలవాలన్నారు. ఇందుకు 45 రోజుల పాటు మనందరం కఠోర శ్రమ చెయ్యాలని , ఇందుకు మన రుణం జగనన్న తీర్చుకుంటారన్నారు. అలాగే ప్రతి నాయకునికి, కార్యకర్తకు బుట్టా రేణుక అండదండలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ చాంద్‌బాషా, విరుపాక్షిరెడ్డి, వైకాపా నాయకులు శరత్‌కుమార్, ప్రభాకర్, రమేష్, లింగమూర్తి, బొంబాయి రాజు,తిమ్మప్ప, సచివాలయ కన్వినర్‌లు నాగరాజు, సువర్ణ, వాలెంటియర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బుట్టా నాగరాజు

# యూత్ ఎంపవర్‌మెంట్ సమ్మిట్‌లో విద్యార్థుల విజయం



యూత్ ఎంపవర్‌మెంట్ సమ్మిట్‌లో ప్రిలిమినరీ రౌండ్‌లో విజయం సాధించిన విద్యార్థులు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రతిష్టాత్మకమైన ఐఈఈఈ ఈవెంట్ యూత్ ఎంపవర్‌మెంట్ సోషల్ ఇన్నోవేషన్ సమ్మిట్ ప్రిలిమినరీ రౌండ్‌లో రెండో సంవత్సరం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు అలేఖ్య, గీత, అనూష, రేష్మ మొదటి బహుమతిని కైవసం చేసుకున్నట్లు శాంతిరామ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎంవి సుబ్రమణ్యం తెలిపారు. నంద్యాల రాజీవ్ గాంధీ మెమోరియల్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు. సాంకేతిక పరిష్కారాల ద్వారా సామాజిక సవాళ్ళను ఆవిష్కరించడానికి, పరిష్కరించేందుకు యువతను ప్రోత్సహించే వేదిక అన్నారు. శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల జట్టు అసాధారణ ప్రతిభ, చాతుర్యం సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రాథమిక రౌండ్‌లో అగ్రస్థానాన్ని సంపాదించిందన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎండి శివరామ్, ప్రిన్సిపాల్ ఎంవి సుబ్రమణ్యం, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ఫరూక్ అంకితభావాన్ని, కృషిని, వినూత్న ఆలోచనలను అభినందించారు. విద్యార్థులు తదుపరి రౌండ్‌కు వెళ్లేందుకు సిద్ధమవుతున్న తరుణంలో శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల మద్దతును అందిస్తోందన్నారు.

# ఎమ్మెల్యే అనుచరులు భయాందోళనకు గురిచేస్తున్నారు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తమ కాలనీలో వీరంగం సృష్టిస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారని అరుంధతినగర్‌కు చెందిన బాధితులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి దృష్టికి తీసుకవచ్చారు. మంగళవారం కల్లూరు అర్బన్ పరిధిలోని 20వవార్డులో ఆమె బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఆమె దృష్టికి తీసుకవచ్చారు. తాము మంగళవారం ఎమ్మెల్యే కాటసాని దౌర్జన్యాలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, మీ సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌యాదవ్, బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, పల్లె రఘునాథ్‌రెడ్డి, వంగాల జనార్ధన్‌రెడ్డి, శేఖర్‌చౌదరి, నాగమణి, మహిళా నాయకురాలు అనసూయభాయి, జనసేన నాయకులు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న గౌరుచరితారెడ్డి

# బుట్టా రేణుకమ్మ గెలుపుకు సహకరించండి

★ ప్రచారంలో దూసుకెళ్లాలి

★ ఎమ్మెల్యే ఎర్రకోట, పరిశీలకులు మధుసూదన్ పిలుపు

★ వైకాపా శ్రేణుల తోడ్పాటుతో ముందుకుపోతాం : బుట్టా



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రకోట

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** మన లక్ష్యం .. మన ముందున్న కర్తవ్యం అక్కడ జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవడం.. ఇక్కడ మన పార్టీ అభ్యర్థి బుట్టారేణుకమ్మను గెలిపించి శాసనసభకు పంపడం ఇదంతా మనందరి కలిసికట్టుగా సహకారం అందిస్తే ఎమ్మిగనూరు అభివృద్ధికి బాటలు పడతాయని ఇకపై ప్రచార హోరు పెంచుకోవాలని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, ఎమ్మెల్సీ, ఎమ్మిగనూరు పరిశీలకులు డాక్టర్ మధుసూదన్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ స్థాయి విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో 33 వార్డుల్లో కౌన్సిలర్లు, పార్టీ ఇన్‌ఛార్జీలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు అందరూ కలిసికట్టుగా మన పార్టీ అభ్యర్థి అయిన బుట్టా రేణుకమ్మను గెలిపించి జగనన్నకు కానుకగా పంపాలని తెలిపారు. రోజువారీగా పట్టణంతోపాటు గ్రామాల్లో ముమ్మర ప్రచారం చేపట్టానన్నారు. ఇందుకు తగ్గ రూట్ మ్యాప్ వేసుకోవాలని సూచించారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేపట్టాలని వివరించారు. అనంతరం బుట్టా రే ణుకమ్మ మాట్లాడుతూ ప్రతి జగనన్న అభిమాని , వైకాపా శ్రేణులు తన గెలుపుతో ఎమ్మిగనూరు నుండి గెలుపు అందించి జగనన్నకు కానుకగా పంపితే ఎమ్మిగనూరు ప్రజల రుణం తీర్చుకునే విధంగా అభివృద్ధి చేపట్టాలన్నారు. పార్టీ శ్రేణులను అన్ని విధాలుగా ఆదుకుంటా .. ఇక ఈ 50 రోజులు మన లక్ష్యం తన గెలుపుతో పాటు జగనన్న ముఖ్యమంత్రి కావాలన్న సంకల్పం ఉంచుకొని తమవంతుగా సహకారం అందించాలని ఆజ్ఞాపించారు. ఈ కారక్రమంలో బుట్టా నీలకంఠ, బుట్టా ప్రతుల్, బిఆర్ బసిరెడ్డి, బుట్టా శారదమ్మ, కెఎస్ రఘు, బుట్టా రంగయ్య, రియాజ్ అహమ్మద్, నజీర్ అహమ్మద్, షబ్బీర్ అహమ్మద్, మాచాని నీలకంఠ, డిష్ కేశవరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు



సంతజూటూరు పికప్ ఆనకట్టను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నంద్యాల ప్రజలు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్లు, మున్సిపల్ ఇంజనీర్లతో కలిసి ముందస్తు చర్యలను చేపట్టారు. బండి ఆత్మకూరు మండలం సంతజూటూరు పికప్ ఆనకట్టకు పరిశీలించి తాగునీటి అవసరాలకు సంబంధించిన నీటిని నంద్యాలరు తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాలకు ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఆనకట్టను పరిశీలించడం జరిగిందన్నారు. ఇరిగేషన్ అధికారులు కేసీకి 900క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందని సంతజూటూరు ప్రాంతంలోకి కుందూకు నీరు రావడంతో ఆ నీటిని నంద్యాల ప్రజలు తాగునీటి అవసరాలకు తరలించే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వెలుగోడు రిజర్వాయర్‌లో నంద్యాల ప్రజల తాగునీటి అవసరాలకు నీటి నిల్వలను చేపట్టడం జరిగిందన్నారు. రానున్న కాలంలో నంద్యాల ప్రజలకు నీటి సమస్య లేకుండా వచ్చే ఆగస్టు నెల వరకు నీటి సమస్య తలెత్తదని తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి తెలిపారు. మంగళవారం ఆసుపత్రిలో ధన్వంతరి హాల్‌లో హెచ్‌వోడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీటీవీఎస్, ఎండోక్రైనాలజీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ, పీడియాట్రిక్ సర్జరీ, ఫ్యామిలీ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లలో ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్ చేయాలన్నారు. సిటీ స్కానింగ్‌కు సంబంధించిన కేసులను రొటీన్‌గా పంపించాలన్నారు. ఆసుపత్రిలో నూతన హౌస్ సర్జన్‌కు డ్రెస్‌కోడ్, ఐడీ కార్డు, అటెండెన్స్ స్ట్రిక్ట్‌గా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, కేఎంసీ వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరి, ఆసుపత్రి సీఎస్ఆర్ఎంఓ వెంకటేశ్వరరావు, డాక్టర్లు హేమనళిని, వెంకటరమణ, హెచ్‌వోడీలు రాజశేఖర్, సీతారామయ్య, రాధారాణి, శ్రీనివాసులు, శివబాలనగాంజన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి

## భక్తుల ఇలవేల్పు దైవం

# శ్రీపంచలింగేశ్వరుడు



శివలింగం

- ఉత్సవాలకు శ్రీగిరి క్షేత్రం ముస్తాబు
- ఈనెల 8 నుండి ఉత్సవాలు ప్రారంభం
- ఈనెల 9న పార్వతి పరమేశ్వరుల కళ్యాణం

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండల్లో శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీ పంచలింగేశ్వరుడు శివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ, కోరిన కోరికలు తీర్చే దేవుడుగా పంచలింగేశ్వరుడు వెలుగొందుతున్నారు. అయితే ఈ పంచలింగేశ్వరుడు మహిమలతోపాటు ఐశ్వర్యం, ఆరోగ్యం, జ్ఞానం, మోక్షం, సంతానం కలిగించేవారని పూర్వ పెద్దలు చెబుతున్నారు. శ్రీగిరి క్షేత్రంలో మూడున్నర అడుగుల ఎత్తులో నవగ్రహాలను ఎక్కడ లేనివిధంగా సతీసమేతంగా వాహనాలపై ప్రత్యేక మంటపాల్లో నిర్మించబడింది. ఈనెల 8నుండి 10వ తేది వరకు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు శ్రీనివాస నాయన, గ్రామ పెద్దలు తెలిపారు. 8న శుక్రవారం ఉదయం 6గంటలకు సహస్త్ర పుష్ప సాహిత్య గణపతి హోమం, మధ్యాహ్నం 2గంటలకు పార్వతి పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను బిణిగిరి గ్రామంలోని రామచంద్రరెడ్డి ఇంటి నుండి పల్లకీలో డప్ వాయిద్యాలతో గ్రామోత్సవంగా నిర్వహించుకొని శ్రీగిరి క్షేత్రం చేరుకుంటుంది. రాత్రి 9గంటలకు విజయ భారతి ప్రజానాట్య మండలి సురబీ హైద్రాబాద్ వారిచే భక్తప్రహ్లాద, భూకైలాస లక్ష్మన్న యాదవ్ ఆధ్వర్యంలో దుర్యోధన మాయసభ ఏకపాత్రాభినయం జరుగును. రాత్రి 12గంటలకు లింగోద్భవ సమయం శ్రీగిరి జ్యోతి దర్శనం జరుగును. అనంతరం అభిషేకాలు నిర్వహిస్తారు. ఈనెల 10న స్వామివారికి పంచామృతాభిషేకం, రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు ఆలయాలు విద్యుత్ దీపాలతో శోభాయమానంగా ముస్తాబు చేస్తున్నారు.



కొండపైన వెలసిన పార్వతి పరమేశ్వరుడు

సూర్య



# ఆధ్యాత్మికంగా బ్రహ్మోత్సవాలు



దేదీప్యమానంగా శ్రీగిరి క్షేత్రం..వైభవంగా సాగుతున్న గ్రామోత్సవం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు శ్రీశైల క్షేత్రంలో అధ్యాత్మికంగా సాగుతు న్నాయి.వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనంతో శ్రీగిరి కిటకిటలాడుతోంది,ఓం.. సమశ్శివాయ,శంభో శంకర..హరహర మహాదేవ...అంటూ భక్తులు శివపంచాక్షరిని పఠిస్తుండడంతో ముక్కంటీ మురిసిపోతున్నాడు. భక్తాదులు వేకువజాము నుంచే పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించి మల్లన్న దర్శనానికి బారులు తీరారు.ఐదో రోజు మంగళవారం ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులువేలాదిగాతరలివచ్చారు.ఉచితే,శీఘ్ర,అతిశీఘ్రదర్శన క్యూలైన్ల ద్వారా భక్తులు దర్శించుకుంటున్నారు. శివస్వాములకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు.భక్తుల రద్దీతో స్వామి అమ్మవార్ల దర్శనానికి 4గంటల సమయం పడుతోంది. క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దేవస్థాన అధికారులు అల్పా హారం, త్రాగునీరు,బిస్కెట్లు,సమయానుకూలంగా పాలు అందజేస్తు న్నారు.

**ఈనెల 11 వరకు మల్లన్న 'అలంకార దర్శనం' :** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు మంగళవారం నుంచి ఈ నెల 11వ తేదీ వరకు శ్రీమల్లికార్జున స్వామివారి అలంకార దర్శనాన్ని మాత్రమే కలిగిస్తారు.కాగా ఈ నెల 1 నుంచి 5వ తేదీ వరకు ఇరుముడి కలిగిన శివ మాలధారులకు నిర్దిష్ట సమయాల్లో స్పర్శ దర్శనానికి అనుమతించారు.అయితే మంగళవారం సాయంత్రం 7:30 గంటల నుంచి 11 వ తేదీ వరకు భక్తులందరికీ కేవలం అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తామని ఆలయ అధికారులు తెలిపారు.

# ఫలించిన రెస్క్యూ ఆపరేషన్ .. పెద్దపులి సేఫ్

**– పులి నుంచి ఉచ్చును తొలగించిన అటవీ శాఖ అధికారులు**
**– రేంజర్ పట్టాభి ఆధ్వర్యంలో రెస్క్యూ ఆపరేషన్**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పెద్దపులికి పడ్డ ఉచ్చును తొలగించేందుకు అటవీ శాఖ అధికారులు రాత్రింబవళ్లు అష్టకష్టాలు పడుతూ నిర్వహించిన రెస్క్యూ ఆపరేషన్ ఫలించింది. ఆత్మకూరు అటవీ రేంజ్ అధికారి పట్టాభి వివరాల మేరకు గత నెల 25వ తేది ముసలిమడుగు బీట్ సందుబాట రస్తాలో ఆడపులి నడుముకు ఉచ్చు ఉన్నట్లు ట్రాప్ కెమెరాల్లో గుర్తించడం జరిగింది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్ళడంతో ఎంతో చాకచక్యంగా ఉచ్చును తొలగించి పెద్దపులిని కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. దీంతో రేంజర్ పట్టాభి ప్రత్యేక అధికారుల బృందంతో కలిసి మహారాష్ట్రకు చెందిన రెస్క్యూ బృందంతో ఆపరేషన్‌ను మొదలుపెట్టారు. ఈ ఆపరేషన్‌లో 50 మంది బృందం పాల్గొని పెద్దపులి జాడ కోసం గాలింపు చేపట్టారు. ముసలిమడుగు బీట్‌తో పాటు చుట్టుపక్కల బీట్‌లలో పెద్దపులి జాడ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఉచ్చు వల్ల పెద్దపులికి గాయమై చనిపోయే ప్రమాదం ఉందని త్వరగా పెద్దపులి జాడ తెలుసుకొని పులి నడుముకు ఉన్న ఉచ్చును తొలగిచేందుకు రేంజర్ పట్టాభి చేపట్టిన ఆపరేషన్ ఫలించింది. మంగళవారం తెల్లవారుజామున కొత్తపల్లి బీట్ పరిధిలో పులిని గుర్తించి మత్తుమందు ఇచ్చి పులికి ఉన్న ఉచ్చును తొలగించడం జరిగింది. వైద్య పరీక్షలు నిర్వహించి పులిని రక్షించడం జరిగిందని రేంజ్ పట్టాభి తెలిపారు. ఈ ఆపరేషన్‌లో సిఎఫ్ అండ్ ఎఫ్‌డి బిఎన్‌ఎన్ మూర్తి, డిడి అలాన్ చాంగ్ టెరాన్, ఆత్మకూరు రేంజ్ అధికారి, సిబ్బంది, ప్రొటక్షన్ వాచర్లు, రెస్క్యూ బృందం సభ్యులు 5 మంది పాల్గొన్నారు.



అటవీ అధికారులు పెద్దపులి కోసం గాలింపు చర్యలు చేపట్టిన దృశ్యం

# డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

**డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**



ప్రచారంలో మాట్లాడుతున్న డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** రాబోయే రోజుల్లో డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆవులదొడ్డి గ్రామం నుంచి కోట్ల ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తిమ్మాపురం, కామగానికుంట్ల, వెంకటనాయునిపల్లె, సోమాపురం గ్రామాలలో తెదేపా ప్రకటించిన మినిమానిఫెస్టో పథకాలను ప్రజలకు వివరిస్తూ సైకిల్‌గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోట్ల ప్రజలను విజ్ఞప్తి చేశారు. కర్నూలు ఎంపి సీటును బీసిలకు త్యాగం చేసి తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానన్నారు. నియోజకవర్గంలో కోట్ల, కేఈలు ఫ్యాక్షన్‌ను ఎక్కడ ప్రోత్సహించామో మంత్రి బుగ్గన నిరూపించగలరా అని సవాలు విసిరారు. వెంకటనాయునిపల్లె రైల్వే గేట్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని కోట్ల హామిచ్చారు. జగన్ మరోసారి గెలిస్తే మన ఆస్తులను కూడా తాకట్టు పెడుతారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, జనసేన నాయకులు ఆలా మోహన్‌రెడ్డి, ఓబులాపురం శేషిరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్, శీలం భాస్కర్‌నాయుడు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ టిఈ.కేశన్నగౌడ్, దేవరబండ వెంకటనారాయణ, జనసేన నాయకులు బ్రహ్మం, వలసల బాలుడు, భూమా నాగన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును ఆకస్మీకంగా జిల్లా ఎస్పీ తనిఖీ

**– అక్రమ మద్యం రవాణా అరికట్టాలి**
**– పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ తనిఖీ**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నికలు సమీపిస్తున్నందున అంతర్ రాష్ట్ర సరిహద్దులో ఉన్న మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాధవరం చెక్‌పోస్టును కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మంగళవారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ సృజనతో కలిసి స్ట్రాంగ్ రూం, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఏస్పీ, జిల్లా కలెక్టర్ పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందికి సూచనలు చేశారు. డబ్బు, అక్రమ మద్యం రవాణా జరగకుండా కట్టడి చేయాలని సిబ్బందికి ఆదేశాలు చేశారు. చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న పోలీసులు అక్రమ రవాణాపై నిఘా పటిష్టం చేయాలని సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ వెంట ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస్‌రెడ్డి, ఆదోని సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ, మంత్రాలయం సిఐ ఏరిషావలి, కోసిగి సిఐ ప్రసాద్, ఎస్.ఐలు గోపినాథ్, కృష్ణమూర్తిలు ఉన్నారు.



# పోలింగ్ బూతులను పరిశీలించిన ఆర్డిఓ



శెట్టి వీడులో పోలింగ్ బూతును పరిశీలించిన ఆర్డీవో మల్లికార్జున్‌రెడ్డి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు గోడిగనూరు నేలంపాడు, చిన్నవంగలి,ముత్యాలపాడు గ్రామాల పోలింగ్ బూత్లను ఆర్డిఓ మల్లికార్జున్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల డివిజన్ పరిధిలో 100 సమస్యాత్మక గ్రామాలను గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గతంలో గొడవలు బూతులను కూడా సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించడం జరిగింది అన్నారు. గత ఎన్నికల్లో 90శాతం ఓట్లు పైగా పోలైన బూతులు, 30 శాతం కంటే పోలైన బూతులను కూడా సమస్య ఆత్మక బూతులుగా గుర్తించడం జరిగిందన్నారు. అలాగే 85 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, నడవలేని దివ్యాంగులకు ఒక గవర్నమెంట్ గజిటెడ్ అధికారి, బి ఎల్ ఓ, ఆయా పార్టీల ఏజెంటు వీడియోలను సేకరించి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సమక్షంలోనే పోస్ట్ బ్యాలెట్ ను పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట తహసిల్దార్ ఏవీ రమణమ్మ, డిప్యూటీ తహసిల్దార్ విజయకుమార్, సర్వేర్ మదిలేటి, వి ఆర్వోలు వెంకట్రాంరెడ్డి, ఇమామ్ భాష, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన ఆర్డిఓ



మాట్లాడుతున్న ఆర్డిఓ మల్లికార్జున్‌రెడ్డి

**ఆళ్ళగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రశాంత వాతావరణంలో ఓటరు తనఓటు వేసుకునేలా చర్యలుతీసుకోవడం జరిగిందని నంద్యాల ఆర్డిఓ, ఆళ్లగడ్డ ఎన్నికల అధికారి మల్లికార్జున రెడ్డి అన్నారు. మంగళవారం ఆళ్లగడ్డ తహసిల్దార్ కార్యాలయంలో ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు.ఎన్నికల నియమాలగురించి వారికి వివరించారు. సమస్యాత్మక కేంద్రాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకు రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలన్నారు. ఇప్పటికే ఈ కేంద్రాల్లో ప్రశాంత ఎన్నికలకు తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించామన్నారు. గతంలో జరిగిన ఘటనలు పునరావతం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షేక్ నజీర్ అహ్మద్, ఎన్నికల ఉప తహసిల్దార్ చంద్రశేఖరయ్య, టిడిపి, వైకాపా, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మల్లెల అల్ ఫ్రెడ్ రాజును కలిసిన బుట్టా రేణుక..



బుట్టా రేణుకతో మల్లెల దంపతులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** మల్లెల గ్రూప్స్ అధినేత, వైసీపీ నాయకులు మల్లెల అల్ ఫ్రెడ్ రాజును ఎమ్మిగనూరు వైసీపీ ఇంచార్జి బుట్టా రేణుక మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు మల్లెల బుట్టా రేణుకకు సన్మానించి, సునీలా అల్ ఫ్రెడ్ పట్టు చీరను అందజేశారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ..వచ్చే ఎన్నికల్లో నాగెలుపు సహకారం అందించాలని కోరారు. పార్టీ గెలుపుకు అందరూ కలసి గట్టుగా పని చేయాలని పేర్కొన్నారు.అనంతరం మల్లెల మాట్లాడుతూ త్వరలోనే పాస్టర్లతో పాటు వికలాంగుల, మహిళల సంఘాలతో పాటు ఇతర సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తామని, మీ గెలుపుకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ పట్టణ అధ్యక్షు డు బుట్టా రంగయ్య, కౌన్సిలర్ నీలకంఠ, శివ ప్రసాద్,రఘు, సామెల్, సతీష్ పాల్గొన్నారు.

## ప్రతి ముస్లిం నారా హమారా..

# టీజీ భరత్ హమారా అనుకోవాలి



ప్రజలతో మాట్లాడుతున్న టీజీభరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కర్నూలులో ఉన్న ప్రతి ముస్లిం సోదరుడు నారా హమారా.. టీజీ భరత్ హమారా అనుకోవాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. మైనార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని 51వవార్డు పరిధిలోని కొత్తపేటలో మంగళవారం నారా హమారా టీజీ భరత్ హమారా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం ఇళ్ల వద్దకు వెళ్లి తెలుగుదేశం పార్టీ సూపర్ 6పథకాలతో తాను రూపొందించిన 6గ్యారంటీలను టీజీ భరత్ వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని పెద్దలు, మహిళలు, యువతను కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు హమీద్, జహంగీర్‌బాష, మన్సూర్‌అలీఖాన్, మెహబూబ్‌గౌస్, ఇబ్రహీం, అబ్దుల్‌రజాక్, జుబేర్ ఖాన్, రెహమత్, ఇమ్రాన్, సలీంఖాన్, ఖాజా, ఖాజామోహిద్దీన్, అన్వర్‌బాష, జహంగీర్‌బాష, షోయమ్‌మున్నా, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## కాలినడకన వెళ్తున్న శివ భక్తులకు అల్పాహారం, మజ్జిగ పంపిణీ




**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలో పూసల సంఘం సభ్యులు పూసల శ్రీశైల నిత్య అన్నదాన సేవా సత్రం ఆధ్వర్యంలో అల్పాహారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మహాశివరాత్రి సందర్భంగా ఇతర రాష్ట్రాల నుంచి కాలినడకన వెళ్తున్న శివ భక్తులకు సేవా భావంతో ఈ కార్యక్రమం చేపట్టామని అధ్యక్షులు ఆకుతోట రాజశేఖర్ రామస్వామి భక్తిని పెద్ద స్వామి అన్నారు రానున్న రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని తెలియజేశారు సహకరించిన ఈ కార్యక్ర మానికి బత్తిన రమణారావు నాయిని రామస్వామికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తుపాకుల రమేష్, మధుసూదన్ రావు గోపాల్ వెంకటేశ్వరరావు మనోహర్ రమణ పుల్లంరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ప్రధాని మోడీదే

**31వ వార్డులో స్వయం సహాయక బృందం మహిళలతో 2 కే వాక్**

**బీజేపీ మహిళా మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షురాలు స్వాతి**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** మహిళలకు చట్టసభల్లో33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ప్రధాని మోడీ దేనని బీజేపీ మహిళా మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షురాలు బత్తిని స్వాతి పేర్కొన్నారు. సోమవారం బత్తినిస్వాతి ఆధ్వర్యంలో 31వ వార్డులో స్వయం సహాయక బృందం మహిళలతో 2కే వాక్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా స్వాతి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మహిళా సాధి, కారత కొరకు అమలుపరిచిన విధానాలను, సంక్షేమ పథ కాలను వివరించడం, మహిళలకి చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించడం మరియు ముస్లిం మహిళలకు త్రిబుల్ తలాక్ తీసుకొని రావడం ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు స్వచ్ఛభారత్ కింద టాయిలెట్ల నిర్మాణం సుకన్య సమృద్ధి యోజన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జివిస్ మధుర ,మహిళలు పాల్గొన్నారు.

## చింతల చెరువులో వైసీపీకి పెరిగిన ఆదరణ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండల పరిధిలోని చింతలచెరువు గ్రామానికి భూమా కుటుంబానికి వెన్నంటు ఉండి వారి విజయానికి కృషిచేసిన పసపల కుటుంబం యొక్క ప్రత్యేకత, భూమా కిషోర్ రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ నుండి వైఎస్ఆర్ సీపీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. భూమా కిషోర్ రెడ్డికి చేదోడువాదోడుగాఉన్నారు. అలాగే చింతలచెరువు గ్రామంలో కిషోర్ రెడ్డి చేసే సేవా కార్యక్రమంలో పసపల రామనాథరెడ్డి వెనక ఉండి నడిపిస్తూ ఉన్నాడు. భూమా కిషోర్ రెడ్డితో నడిచే నియోజకవర్గ కార్యకర్తలు అందరూ బిజెపి పార్టీని వదిలిపెట్టి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో చేరడం జరిగింది. రామ్నాథ్ రెడ్డి కూడా వైఎస్ఆర్ పార్టీలో చేరి పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు. చింతలచెరువులో యువ నాయకులు రామనాథరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీకి మరింత బలం చేకూరిందని గ్రామ ప్రజలు తెలిపారు.


ముఖ్యమంత్రి సమక్షంలో చేరిన బిజెపి నాయకులు పశుపల రామ్నాథ్ రెడ్డి

## ఈనెల 10న బాలికల గురుకుల ప్రవేశ పరీక్షలు

**వెల్దుర్తి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసన్న**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** డాక్టర్ బిఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల వెల్దుర్తి నందు ఈనెల 10వ తేదిన 2024-2025 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతికి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసన్న మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 10తేదిన ఉదయం 10ః00గంటల నుండి మధ్యాహ్నం 12ః00 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇంటర్ ప్రవేశపరీక్ష మధ్యాహ్నం 2ః00 గంటల నుండి సాయంత్రం 4ః30 గంటల వరకు నిర్వహించబడునన్నారు. ఈ పరీక్షలకు దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు ప్రభుత్వం వెబ్‌సైట్ నందు హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని, హాల్ టికెట్ నందు ఫోటో తప్పుగా ఉన్న విద్యార్థులు ఖచ్చితంగా హెచ్ఎం ధృవీకరించిన స్టడీ సర్టిఫికేట్ మరియు ఒరిజినల్ ఆధార్‌కార్డును పరీక్ష వచ్చే సమయంలో తీసుకొనిరావాలన్నారు. పరీక్ష వ్రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలన్నారు.

## పోలింగ్‌స్టేషన్ల పేర్లు మార్పు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**

కొన్ని ప్రాంతాల్లోని స్కూల్ బిల్డింగ్‌ల పేర్లు మార్పు జరిగి ఉండటం వల్ల కొన్ని పోలింగ్ స్టేషన్ల పేర్లు మార్పు చేయడం జరిగిందని, కొన్ని ప్రదేశాల పేర్లు కూడా మార్చడం జరిగిందని రాజకీయ పార్టీ ప్రతినిధుకలు పాణ్యం నియోజకవర్గ ఎలక్ట్రోల్ అధికారి, జేసీ నారపురెడ్డి మౌర్య తెలిపారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని జేసీ ఛాంబర్‌లో శాసన నియోజకవర్గంకు చెందిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో, అధికారులతో జేసీ సమావేశం నిర్వహించి తీసుకుంటున్న సవరణల గురించి రాజకీయ ప్రతినిధులకు తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు పోలింగ్‌స్టేషన్‌లను మార్పు చేయాలని, ఓటర్లకు అనుకూలంగా లేవని ప్రస్తావించగా సంబంధితాకారులు పరిశీలించి నివేదిక అందించిన తర్వా ఆ విషయాలు పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు.

## ఆళ్లగడ్డ భవిష్యత్తు దృష్ట్యా వైకాపాను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నా

**భూమా అఖిలప్రియ పద్ధతిగా రాజకీయాలు చేసుకోవాలి..భూమా కిషోర్ రెడ్డి**

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన చూసి నాలుగు సంవత్సరాల క్రితం బిజెపిలో తాను చేరానని ప్రస్తుతం రాష్ట్ర బీజేపీ పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, టిడిపికి షీ టీం లాగా తయారైందని పొత్తుల కోసం పాకులాడుతోందని దీంతో తన రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైకాపాలో చేయడం జరిగిందని తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి కార్యకర్తలను కాపాడుకునే పరిస్థితుల్లో లేదని ఆయన ఆరోపించారు. అందుకే తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం రాజకీయ భవిష్యత్తు కోసం ఆళ్లగడ్డ భవిష్యత్తు కోసం తాను వైకాపాలో చేరడం జరిగిందన్నారు. గతంలో తాను స్వతంత్ర అభ్యర్థిగా అయినా బరిలో దిగుతానని చెప్పడం జరిగిందన్నారు. కానీ గత మూడు సంవత్సరాల నుండి ఆళ్లగడ్డలో కిడ్నాప్లు, దోపిడీలు, మర్డర్ అటెంప్ట్ లో చోటు చేసుకున్నాయని ఇవన్నీ భూమా అఖిలప్రియ ప్రమేయంతోనే జరిగాయని ఆయన ఆరోపించారు. నేను స్వతంత్ర అభ్యర్థిగా నిలబడి ఓట్లు చీల్చడం వల్ల దొంగలకు అవకాశం ఇచ్చినట్లు ఉంటుందన్న అభిప్రాయంతో వెనుకడుగు వేశానన్నారు. 50 సంవత్సరాల అభివృద్ధి వెనక్కి పోతుందన్నారు. 2004లో మా చిన్నాన్న భూమా నాగిరెడ్డి ఫ్యాక్షన్ వద్దు శాంతి ముద్దు అని నంద్యాల పార్లమెంటు పరిధిలో శాంతి యాత్ర చేయడం జరిగిందన్నారు. ఆనాడే భూమా, గంగుల కుటుంబాలు ఫ్రాక్షన్ వద్దని స్వస్తి చెప్పి రాజకీయాలకే పరిమితం అయ్యాయన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఫ్యాక్షన్ జాడలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో చేపట్టిన అభివృద్ధి నవరత్నాల సంక్షేమ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందన్నారు. గతంలో కంటే ఇప్పుడు ఆళ్లగడ్డ అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆళ్లగడ్డలో వైకాపాను గెలిపించి కానుకగా ఇస్తామని చెప్పడం జరిగిందని శాసనసభ్యులు గంగుల నాని తాను ఒక ప్రణాళికతో కలిసి ముందుకెళ్తామని వైకాపా జెండా ఎగురువేస్తామన్నారు. నాపై మూడు రోజుల నుండి భూమా అఖిలప్రియ చెంచాలు ట్రోలింగ్ చేస్తున్నారని వారికి ఒకటే చెబుతున్నానని ఆమె రాజకీయాలు ఆమె చూసుకోవాలని పద్ధతిగా ఉండాలని చిట్టచివరగా వార్నింగ్ ఇస్తున్నానన్నారు. పద్ధతిని మార్చుకోకపోతే ఆమె జీవిత చరిత్రను విప్పాల్సి వస్తుందన్నారు. తాను వైకాపాకు చేరే ముందు తన అనుచర వర్గంతో మాట్లాడి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వైకాపాని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న భూమా కిషోర్ రెడ్డి

## ఘనంగా అల్లిసాహెబ్ స్వామి ఉరుసు

**- కొర్కెలు తీర్చాలంటూ భక్తితో ఇసుకను సమర్పించిన భక్తులు**

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో వెలసిన అల్లిసాహెబ్ స్వామి ఉరుసు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హెచ్ కైరవాడి గ్రామస్థులే కాక కర్నూలు, బళ్లారి, మహబుబ్నగర్, ఆదోని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఉరుసు మహోత్సవంకు హాజరయ్యారు. స్వామివారి జీవసమాధిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. వందలాది మంది భక్తులు తమ కొర్కెలను తీర్చాలని భక్తులు స్వామికి ఇష్టమైన ఇసుకను ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లతో సమర్పించి తమ కోర్కెలను తీర్చాలని వేడుకున్నారు. సాయంత్రం గ్రామంలో రేలారేలారే. ఉచిత నాటకప్రదర్శన నిర్వహించారు. అనంతరం పలు రాజకీయ పార్టీల నాయకులు స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఏడాది ప్రజలు రైతులు సుఖ సంతోశాలతో ఉండాలని పూజలు నిర్వహించారు. కోర్కెలు తీరిన భక్తులు పెద్ద ఎత్తున స్వామికి ఇష్టమైన ఇసుకను సమర్పించారు. అంతకుముందు స్వామివారి గుర్రంను గ్రామ పురవీదుల గుండా మేళతాళలతో స్వామి వారి దర్గా వరకు ఊరేగించారు. బుధవారం జియారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉరుసులో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు.


స్వామివారి ఆశ్వాన్ని ఉరేగిస్తున్న భక్తులు

## జగన్ ను గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు..డాక్టర్ ధార సుధీర్

**పాములపాడు, మేజర్ న్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ గెలిస్తే అనేక సంక్షేమ పథకాలు అందిస్తారని నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ధార సుధీర్ అన్నారు మంగళవారం మండల పరిధిలోని కోల్స్ ఆనందపురం,జూటూరు గ్రామాలలో పరిచయ కార్యక్రమం ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవన ప్రమాణాలు పెంచుకోవాలని అన్నారు. కొల్స్ ఆనందపురం చర్చి నిర్మాణానికి సహకరిస్తామని ఉన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డికి క్రిస్టియన్ కమ్యూనిటీ అంటే ప్రేమ ఎక్కువ అని అన్నారు ఇతర పార్టీలు అనేక పథకాలు చెబుతారని కానీ ఇంతకు ముందు వారు అధికారంలో ఉన్నారని ఇంతవరకు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. వైసిపి మండల అధ్యక్షుడు రామలింగేశ్వర్ రెడ్డి, కార్యదర్శి మధుసూదన్ రావు,సర్పంచులు రామస్వామి, వరప్రసాద్, చింతల్ నారాయ ణ, ఎంపిటిసి సురేష్, సర్పంచ్ సలాం సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ విజయసింహారెడ్డి, జబ్బర్, కమలా కర్, చరణ్, లక్ష్మణ్ గౌడ్, గోపాల్,మున్న, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ దార సుధీర్

## ఓటుతో జగన్‌కు బుద్ధి చెప్పండి

**- టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌యండి ఫిరోజ్**


శంఖారావం కిట్లను అందేస్తున్న ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్:** రాబోవు ఎన్నికల్లో ఓటుతో జగన్‌కు బుద్ధి చెప్పాలని టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌యండి ఫిరోజ్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని 26వవార్డు శ్యామ్ నగర్ నందు డోర్ టు డోర్ శంఖారావం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి వార్డు ఇంచార్జి, మాజీ కౌన్సిలర్ పల్లె చిన్న వెంకట సుబ్బయ్య, 27వ వార్డు కౌన్సిలర్ జైనాబి, మాజీ కౌన్సిలర్ దస్తగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సురేష్ మాట్లాడారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్‌ను నిలిపిన ఘనత ఒక జగన్‌మోహన్ రెడ్డికే చెందుతుందని అన్నారు. రాజధాని లేని రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఉపాధి, పరిశ్రమలు లేక రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారన్నారు. రాబోవు ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును గెలిపించుకోవాలని అలాగే నంద్యాలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్ యండీ ఫరూక్‌ను గెలిపించుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన ప్రజలను కోరారు.

సూర్య

బుధవారం | 06 మార్చి 2024

# నాడు బెంజ్ మంత్రి నేడు ఆప్తుడు అయ్యాడా

## – గుమ్మనూరు టీడీపీలో చేరడంపై కార్యకర్తల్లో అసంతృప్తి





**కర్నూలు, సూర్యప్రతినిధి:** వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న గుమ్మనూరు జయరామ్‌పై అనేక ఆరపణలు చేసిన తెలుగుదేశం పార్టీ అదే నాయకుడిని పార్టీలో చేర్చుకోవడంపై టీడీపీ కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. జయరాం తన పదవి కాలంలో నియోజకవర్గంలోని సాధారణ తెలుగుదేశం కార్యకర్తను సైతం అనేక ఇబ్బందులకు గురిచేశాడని ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు వాపోతున్నారు. మంత్రిగా విధులు నిర్వహించిన కాలంలో ఆయనపై అనేక ఆరోపణలు చేసిన పార్టీ నేడు పార్టీలో చేర్చుకోవడంపై ప్రజలు తమను ప్రశ్నిస్తున్నారని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. గుమ్మనూరు జయరాం తన పదవి కాలంలో ఎలాంటి తప్పులు చేయలేదని టీడీపీ నాయకత్వం భావించిందా అంటూ తమను నేరుగా అడుగుతున్నారని, వారికి ఏం సమాధానం చెప్పాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మిక శాఖ మంత్రిగా గుమ్మనూరు జయరాం రూ.వందకోట్లు అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ ఆయనను బెంజ్ మంత్రిగా ఎద్దేవా చేసిన నాయకులే నేడు అక్కున చేర్చుకోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని, ఇలా అయితే ఆలూరు, గుంతకల్లు నియోజకవర్గాల్లో పార్టీకి ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు. దీని ప్రభావం రెండు నియోజకవర్గాల్లో కాకుండా కర్నూలు లోక్‌సభ నియోజకవర్గం మొత్తంపై చూపే ప్రభావం ఉందని వారంటున్నారు. గుమ్మనూరు జయరాం తెలుగుదేశంలో చేరిన ఆలూరు నియోజకవర్గంలో ఆయన వర్గం మొత్తం వైసీపీలోనే ఉంటుందని, ఆ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తారని టీడీపీ కార్యకర్తలు అంటున్నారు. అదే జరిగితే జయరాం టీడీపీలో చేరినా ప్రయోజనం శూన్యమని పేర్కొంటున్నారు. ఆయన వల్ల ప్రయోజనం లేదనే వైసీపీ, కాంగ్రెస్ పార్టీలు గ్రహించి ఆయనను దూరం పెట్టాయని టీడీపీ కార్యకర్తలు పేర్కొంటున్నారు. పార్టీ నేత చంద్రబాబునాయుడు, నారాలోకేష్‌లు మరోసారి ఆలోచించాలని, పార్టీకి ప్రయోజనం చేకూర్చని వ్యక్తిని పార్టీలోకి చేర్చుకోవడం వద్దని వారు సూచిస్తున్నారు.



మాట్లాడుతున్న టీజీ భరత్

## కర్నూలును నిజమైన స్మార్ట్ సిటీ చేస్తా: టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగరాన్ని నిజమైన స్మార్ట్ సిటీ చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టీజీ భరత్ అన్నారు. నగరంలోని 13వవార్డు పరిధిలోని బంగారుపేట, విఠల్‌నగర్‌లో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి పార్టీ సూపర్6 పథకాల మేనిఫెస్టోతోపాటు ఆయన స్వయంగా రూపొందించిన 6గ్యారంటీల కరపత్రాలను అందించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ప్రజలు స్థానికంగా ఉన్న ఇళ్ల సమస్యలు, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి సమస్యలు, విద్యుత్ సమస్యలను ఆయనతో మొరపెట్టుకున్నారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో అన్ని సమస్యలే ఉన్నాయన్నారు. నగరం మొత్తం పర్యటించి ఆరు గ్యారంటీలతో మేనిఫెస్టోను తయారు చేసినట్లు తెలిపారు. తాను గెలిచి తమ ప్రభుత్వం వచ్చాక ఈ 6గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు శ్రీనివాసరెడ్డి, విఠల్‌శెట్టి, సురేష్, సురేంద్ర, శివరాం, భాస్కర్, ఏలియా, శేఖర్, నవీన్, రవి, ఎల్లమ్మ, షాషా, మధు, రేష్మ, నాగరాజు, బజారి, పురుషోత్తం, జనసేన కార్యకర్తలు శ్రీనివాసరెడ్డి, కిరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు తనిఖీ

### – ప్రశాంత పోలింగ్ నిర్వహణకు సహకరించండి

### – కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీరారెడ్డి

**గడివేముల, మేజర్‌న్యూస్ :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగు ప్రశాంతంగా నిర్వహించేందుకు గ్రామస్తులు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని పెసరవాయి, చిందుకూరు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కె. రఘువీరారెడ్డిలు సందర్శించి గ్రామస్తులతో ముచ్చటించారు. రెండు ఫ్యాక్షన్ గ్రామాలలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసి, అధికారులకు పలు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల పోలింగ్ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులకు సహకరించాలని గ్రామస్తులను కోరారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, మధ్య పోలింగ్ నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గత ఎన్నికల్లో గొడవలు, అల్లర్లు జరిగిన పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి భవిష్యత్తులో జరిగే పోలింగ్‌లో ఎలాంటి సంఘటనలు చేటు చేసుకోకుండా పటిష్ట చర్యలు చేపట్టామని ఇందుకు గ్రామ ప్రజలందరూ సహకారం అందించాలన్నారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును ప్రశాంతంగా సద్వినియోగం చేసుకుని స్వేచ్ఛాయుత పోలింగ్ నిర్వహణకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఎస్పీ కె.రఘువీరారెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సున్నితమైన అతి సున్నితమైన పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీరారెడ్డి

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బలగాలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా ఎన్నికల్లో అలజడులు సృష్టించిన, ప్రోత్సహించిన, పోలీస్‌శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. గ్రామస్థాయిలో ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. వ్యక్తిగత తగాదాలకు పోకుండా ఘర్షణలకు పాల్పడకుండా ఉండాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా గానీ గొడవలకు పాల్పడిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన అటువంటి వారిపైన కఠినమైన చర్యలు తీసుకుమటామన్నారు. త్వరలోనే కేంద్రబలగాలు కూడా వస్తాయని, వారితో ఫ్లాగ్ మార్చ్ చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు అధికారులకు సహకరించాలని కలెక్టర్, ఎస్పీలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సీఐ వెంకటేశ్వర్లు, గడివేముల ఎస్ఐ బీటి వెంకటసుబ్బయ్య, రాజకీయ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఊరేగింపుగా స్వామి అమ్మవార్లు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** దాదాపు కొన్ని వందల సంవత్సరాల నుంచి ఆనవాయితీలో భాగంగా మహాపుణ్యక్షేత్రమైన మహానందిలో శ్రీమహాశివరాత్రి ఉత్సవాల అనంతరం శ్రీకామేశ్వరీ సహిత శ్రీమహానందీశ్వరుల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా శ్రీకామేశ్వరీ సహిత శ్రీమహానందీశ్వరుల స్వామివార్లు తమ పెళ్లి పెద్దగా నంద్యాలలోని శ్రీపార్వతి సహిత శ్రీబ్రహ్మానందీశ్వరుల ఆహ్వానించడానికి నంద్యాలకు వచ్చారు. ఈసందర్భంగా శ్రీబ్రహ్మానందీశ్వరస్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీమహానందీశ్వరుల స్వామివార్ల పల్లకీకి ఆలయ వేద పండితులు సురేష్‌శర్మ, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం నుంచి పట్టణంలోని పురవీధుల గుండా కల్పనా సెంటర్‌లోని శ్రీరామ ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ భక్తులు పూజలు చేసిన అనంతరం తిరిగి బైర్మల్ వీధి, బస్టాండ్ మీదుగా మెయిన్‌బజార్, గాంధీచౌక్ మీదుగా ఆలయానికి చేరుకున్నారు. భక్తులు తన్మయత్వంతో ఒకేసారి శ్రీమహానందీశ్వరుల స్వామివార్లను, శ్రీబ్రహ్మానందీశ్వరుల స్వామివార్లను దర్శించుకున్నారు.



రామాలయం వద్ద భక్తుల పూజలందుకుంటున్న శ్రీబ్రహ్మానందీశ్వరస్వామి సహిత శ్రీమహానందీశ్వర స్వామి వార్లు



స్వామివార్లకు కాయకర్పూరం సమర్పించుకుంటున్న భక్తులు

### కర్నూలు వైసిపి ఎంపీ బరిలో

# కప్పట్రాళ్ల బొజ్జమ్మ..?

- ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన గుమ్మనూరు టిడిపిలోకి జంప్
- వాల్మీకులలో మహిళలకు దక్కని అవకాశం
- ఇది వరకే సంజీవ్‌కుమార్ కూడా టిడిపితో టచ్‌లోకి
- జగనన్నను నమ్ముకున్న బొజ్జమ్మ వైపు వైసిపి అధిష్టానం మొగ్గు



సిఎం జగనన్నతో కప్పట్రాళ్ల బొజ్జమ్మ దంపతులు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** వైసిపి పార్టీకి కర్నూలు జిల్లాలో ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కర్నూలు పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించిన మంత్రి గుమ్మనూరు జయరాం మంత్రి పదవికి,పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరిపోయారు.దీంతో ఆలూరు నియోజకవ ర్గంలో బలమైన వాల్మికి వర్గం నుండి ఒక నాయకుడు ఎంపి సీటును కాదని పార్టీ మారడంతో వైసిపి అధిష్టాణానికి ఏం చేయాలో పోలుపోవడం లేదు. దీంతో అంతే బలం ఉన్న నాయకుల కోసం ముందునుండి కసరత్తు చేస్తుండగా అదే వాల్మికి సామాజికవర్గం నుండి ఆలూరు నియోజకవర్గంలో కప్పట్రాళ్ల కుటుంబానికి జిల్లాలో మంచిపేరు ఉంది వారి అనుచరులు పత్తికొండ, కోడుమూరు, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరుతో సహ పలు నియోజకవర్గాలలో బలంగా ఉన్నారు. వాల్మికులలో మొట్టమొదట జిల్లా స్థాయికి ఎదిగిన నేతగా కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడు ఉండేవారు. ప్రత్యర్థులు ఆయనను హత్య చేయడంతో ఆయన కూతురు బొజ్జమ్మ వారి కుటుంబాన్ని నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉండడానికి రాజకీయాల్లోకి వచ్చారు.అయితే వారి తండ్రి నుండి అమె వరకు టిడిపి పార్టీ కోసం అహర్నిషలు కష్టపడ్డారు.దాదాపు 30ఏళ్లు టిడిపికి సేవచేసినా ఎటువంటి ఫలితం లేకుండా పోయింది.చివరికి టిడిపిని వీడి జగనన్న సమక్షంలో వైసిపిలో చేరారు.అయితే ముందుగా వైఎస్ జగన్ ఆలూరు భాద్యతలు చూసుకోమని చెప్పారని అన్నారు. అయితే మంత్రి జయరాం ఉండగా తాము నియోజకవర్గంలో పర్యటిస్తే గ్రూపులు వస్తాయని మిన్నకుండిపోయారు. అయితే వైసిపి అధినేత జగనన్న ఆలూరు అసెంబ్లీ టికెట్ అవినీతి ఆరోపనలు ఎదుర్కొంటున్న మంత్రి జయరాంను కాదని చిప్పగిరి జడ్పిటిసి విరుపాక్షికి కేటాయించారు.ఆలూరు టికెట్‌పై ఆశ పెట్టుకున్న బొజ్జమ్మ జగనన్న బుజ్జగింపులతో విరుపాక్షికి మద్దతు పలికారు.కాని 30 ఏళ్లు టిడిపిలో సేవచేసినా గుర్తించలేకపోయిన టిడిపిని వదలి వైసిపిలోకి వస్తే వారు కూడా గుర్తించలేదని ఒకవైపు భాదపడేవారు. అయితే రాజకీయాల్లో ఇటీవల మార్పులు,చేర్పులు రావడంతో వైసిపి కర్నూలు ఎంపి అభ్యర్థిగా ఉన్న గుమ్మనూరు జయరాం మంత్రికి,పార్టీకి రాజీనామా చేసి టిడిపిలోకి వెళ్లారు.దీంతో వైసిపి అదిష్టాణం కప్పట్రాళ్ల బొజ్జమ్మ వైపు దృష్టి పెట్టినట్లు సమాచారం.గత నెలముందు పార్టీ మారుతారన్న సమాచారం మేరకు ఎంపిటికెట్ వైసిపిజిల్లా అధ్యక్షుడు బి.వై.రామయ్యకు ఇస్తామని తెలపగా అయన మేయర్‌గా ఉండడంతో సముఖంగా లేరని తెలిసింది.అలాగే గతంలో ఉన్న ఎంపి సంజీవ్‌కుమార్ కూడా టిడిపితో టచ్‌లో ఉండడంతో జగనన్న బొజ్జమ్మకు ఇచ్చిన హామీ మేరకు ఎంపి టికెట్ కేటాయించి టిడిపిలో చేయని న్యాయం వైసిపిలో చేయడానికి సిద్దమయ్యారని పార్టీ వర్గాలు తెలిపాయి.ఏదిఏమైనా కొందరికి అదృష్టం ఎలా వరిస్తుందో కూడా ఊహించడం కష్టం.కప్పట్రాళ్ల బొజ్జమ్మ టిడిపిలో ఉండి ఉంటే ఇప్పుడు ఆమెకు పార్టీ టికెట్ బిసివాల్మికి కోటాలో కేటాయించేవారని అవకాశం వచ్చినప్పుడు వారు టిడిపిని వీడి వైసిపిలో చేరారని ఇప్పుడు వైసిపిలో టికెట్ కేటాయించే సమయం ఆసన్నమయ్యిందని కప్పట్రాళ్ల బొజ్జమ్మకు అదృష్టం వైసిపి రూపంలో వస్తుందా అని ఇప్పుడుజిల్లాలో పలువురు రాజకీయ విశ్లేషకులు చర్చింకుంటున్నారు.



కప్పట్రాళ్ల బొజ్జమ్మ